

2వ పేజీలో...

# ఉక్రెయిన్, రష్యా వార్..
# డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

- పుతిన్‌తో త్వరలో మాట్లాడతానన్న డొనాల్డ్ ట్రంప్
- ఇప్పటికే చాలా సార్లు జెలెన్ స్కీతో మాట్లాడినట్లు వెల్లడి
- యుద్ధాన్ని ఆపాలని ఇరువురు భావిస్తున్నారన్నట్రంప్

ఢిల్లీ,: ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో ఇప్పటికే లక్షలాది మంది మరణించారు. సైనికులతో పాటు సామాన్య ప్రజలు సైతం ప్రాణాలు కోల్పోయారు. నగరాలు, పట్టణాలు శిథిలాలుగా మారాయి.



2వ పేజీలో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# కీలక పరిణామం

- మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ మంజూరు
- 10 నెలలు జైలులో గడిపిన తిరుపతన్న

హైదరాబాద్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: తెలంగాణలో అత్యంత సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇన్నాళ్లు అరెస్టులు, దర్యాప్తులు, విచారణల తర్వాత- ఈ కేసులో ఫస్ట్ బెయిల్ వచ్చింది. మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ లభించింది. షరతులతో కూడిన బెయిల్ ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది.



## సూర్యాపేటలో మరో పరువు
# హత్య

సూర్యాపేట, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: సూర్యాపేటలోని మామిల్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి హత్యకు హత్యకు గురయ్యాడు. పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాలవ కట్టపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పిల్లల మర్రికి చెందిన నవీన్, కృష్ణ స్నేహితులు. తరచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూ పోతున్న కృష్ణ నవీన్ సోదరి భార్గవిని ప్రేమించాడు. వీరి ప్రేమను భార్గవి తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ఆరు నెలల క్రితం భార్గవిని కృష్ణ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్గవి, కృష్ణ ఇద్దరూ సూర్యాపేటలో కాపురం

2వ పేజీలో...




2వ పేజీలో...

వీరి భాగస్వామ్యం లేకుండా అభివృద్ధిని ఊహించలేం ఎన్‌సిసి ర్యాలీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

# ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక



2వ పేజీలో...

## సుప్రీంలో ఉదయనిధికి
# ఊరట

సనాతన ధర్మంపై కేసు తోసిపుచ్చిన ధర్మాసనం

- ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం
- 6,15,677 మంది అర్హులకు లబ్ధి
- రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల



## తెలంగాణలో కాంగ్రెస్
# ప్రజా ప్రభుత్వం రికార్డు

2వ పేజీలో...

హైదరాబాద్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. విద్యార్థులకు నాసిరకం భోజనం.. తీరు మార్చుకోని సెంట్రల్ కిచెన్ సిబ్బంది. ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది.



2వ పేజీలో...

## సుప్రీకోర్టులో జగన్‌కు
# ఊరట

- బెయిల్ రద్దు పటిషన్ తిరస్కరించిన ధర్మాసనం
- కేసును బదిలీ చేయాల్సిన అవసర లేదని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుతో రఘురామ పిటిషన్ ఉపసంహరణ

న్యూఢిల్లీ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భారీ ఊరట లభించింది.. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ.. మరోవైపు జగన్ పై ఉన్న కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు గతంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.. రఘురామ కృష్ణంరాజు పిటిషన్ పై జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం విచారణ జరిపింది.. చివరకు ఆ పిటిషన్‌ను డిస్మస్ చేస్తున్నట్టు వెల్లడించింది.. ఇక, జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్ ను ఉపసనీహరించుకున్నారు పిటిషనర్.. ఈ పరిణామాలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించినట్టు అయ్యింది..అయితే కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్‌ను కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది.



## మావోయిస్టుల నిర్మూలనలో
# కేంద్రం పైచేయి

2వ పేజీలో...

- పూర్తిగా తుడిచిపెట్టే లక్ష్యంతా పనిచేస్తున్న బలగాలు
- ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో మావోలకు తప్పని తిప్పలు

న్యూఢిల్లీ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: దేశంలో అశాంతికి కారణమని చెబుతున్న మావోయిస్టుల అంశాన్ని పరిష్కరించడం అంటే వాళ్ళను నిర్మూలించడమేనని ప్రధాని మోడీ, అమిత్ షా చాలా కాలంగా భావిస్తున్నారు. అందుకే నక్సల్స్ నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అడువులను జల్లెడ పట్టిస్తున్నారు. అర్బన్ నక్సలైట్లుగా గుర్తించిన వారిని సైతం అంతమొందిస్తున్నారు. కేసులతో వేధిస్తున్నారు. నక్సల్స్‌కు ప్రజాదరణ లేకుండా చేయడం, వారిని మట్టుపెట్టడం అన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది. సమస్యఎంతటి తీవ్రమైనదైనా, దాన్ని సరిగా అర్థం చేసుకోకపోతే అది మరింత జటిలం కావచ్చు. సాయుధ దళాలు అడవుల్లోకి బాగా లోపలికి చొచ్చుకుపోగలుగుతున్నవి. ప్రభుత్వ సాయుధ బలగాలకు నక్సలైట్లకు మధ్య దూరం నానాటికీ తగ్గిపోతోంది. మావోయిస్టుల ప్రధాన స్థావరాలకు సమీపంలో బలగాలు చేరిపోతున్నాయి. అందుకు ప్రజల మద్దతు కూడా దక్కుతోంది. కారణమేమంటే ఇన్‌ఫార్మర్ల పేరుతో మావోయస్టులు అమాయక గిరిజనలను అంతమొందిస్తున్నారు. ఇది వారికి మింగుడు పడడం లేదు. ఇంతకాలం దుర్భేధ్యమనుకున్న ప్రాంతాలన్నీ సైనిక బలగాలు స్వాధీనపరచుకుంటున్నాయి. అమిత్ షా అన్నట్లుగా మావోస్ట్ పార్టీ కావచ్చు..వారి ఉద్యమం కావచ్చు...'అంతిమ ఘడియల్లో' ఉన్నట్టు చెప్పుకోక తప్పదు. బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో వారి పోరాటలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలు అండగా నిలిచారు. కాలక్రమంలో వారు దూరం కావడంతో మావోయిస్టుల ఉనికి కూడా కోల్పోతూ వస్తున్నారు. అందుకే దండకారణ్యంలో రక్తపుటేరులు పారుతున్నాయి. కాల్పుల మోతలతో బస్తర్ అడవులు మార్మోగుతున్నాయి. అబూజ్ మఢ్ కేంద్రంగా రెండు దశాబ్దాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మావోయిస్టులను భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్లలో చావుదెబ్బ తీస్తున్నాయి. గత ఏడాదిగా జరుగుతున్న ఎదురుకాల్పుల ఘటనల్లో ఇప్పటివరకు మూడు వందలకు పైగా మావోయిస్టులు హతమైనట్లు పోలీసుల రికార్డులు చెబుతున్నాయి. ఈ ఏడాది ఆరంభంనుంచీ గత ఇరవై రోజుల్లోనే మూడు ఎన్‌కౌంటర్లలో 44 మందికి పైగా మావోయిస్టులు అసువులు బాశారంటే పోలీసులు ఎంతలా పైచేయి సాధించారో అర్థం చేసుకోవచ్చు. దండకారణ్యాన్ని చుట్టుముట్టి కాల్పులకు పాల్పడుతున్న సాయుధ బలగాలకు వెరచి గత ఏడాది కాలంలో సుమారు 850 మంది మావోయిస్టులు లొంగిపోగా, పోలీసులు మరో 400 మందికి పైగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా 'ఆపరేషన్ కగార్' పేరిట సాగిస్తున్న ముప్పేట దాడికి సాంకేతిక పరిజ్ఞానమూ తన వంతు సహకారం అందిస్తూండటంతో మావోయిస్టులు మూల్యం చెల్లించుకోక తప్పడం లేదు. కాకులు దూరని కారడవిలో 650కి పైగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని, భద్రతా బలగాలు గాలింపు జరుపుతున్నాయి. మావోయిస్టుల జాడ తెలియగానే విరుచుకుపడి మట్టుబెడుతున్నాయి. అబూజ్ మఢ్ అడవుల్లో అతిశయోక్తి కాదు. ఒకప్పుడు నక్సలిజం అనేక రాష్ట్రాల్లో ఊడలూనుకుని, ప్రభుత్వాలను గడగడలాడించిన మాట వాస్తవం. నక్సలైట్లు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, పోలీసులపైన, ఇన్ఫార్మర్లపైన మెరుపుదాడులు జరిపి మట్టుబెడుతూ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. నక్సలైట్ల తుపాకులకు ఎందరో ప్రజాప్రతినిధులు బలైన సంఘటనలు కోకొల్లలు. ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సైతం సాయుధ పోరాట దాడులతో విలవిల్లాడింది. కారణాలేమైతేనేం, ఉభయ తెలుగురాష్ట్రాల్లో నక్సలైట్ల జోరు తగ్గి, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలకు విస్తరించింది. అడపాదడపా భద్రతాదళాలపై గెరిల్లా దాడులు చేస్తూ, మావోయిస్టులు ఉనికిని చాటుకుంటున్నారు. కేంద్రంలో మూడో దఫా అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం మావోయిస్టులను తుడిచిపెట్టేందుకు కంకణం కట్టుకున్నట్లు చత్తీస్‌గఢ్ అడవుల్లో చోటు చేసుకుంటున్న వరుస ఎన్‌కౌంటర్లను బట్టి తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి నెలలోగా మావోయిస్టులనుంచి చత్తీస్‌గఢ్‌కు విముక్తి కల్పిస్తామంటూ కేంద్ర హోం మంత్రి చేస్తున్న ప్రకటనలను కూడా ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. తెలంగాణతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కమ్యూనిస్టులు గతంలో సాయుధ పోరాటం చేశారు. వారు ప్రజల్లో ఉంటూ పోరాడారు. కాలక్రమంలో రాజకీయం మారింది. కమ్యూనిస్టులు కూడా మెల్లగా అంతమవుతున్నారు. సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా ప్రజలు బతుకుదెరువు కోసం దేశాన్ని దాటేస్తున్నారు.

జైలులో ఉండగా.. తాజాగా ఆయనకు బెయిల్ ఇచ్చింది సుప్రీం కోర్ట్. వాస్తవానికి ఫోన్ ట్యాపింగ్ కేస్ లో అరెస్ట్ అయ్యిన వారిలో మొదటి వ్యక్తి తిరుపతన్న.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నలుగురిని గత ఏడాదిలో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.. అడిషనల్ ఎస్పీ ప్రణీత్ రావ్, అడిషనల్ ఎస్పీ భుజంగ రావ్, అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావ్ లను పోలీసులు అరెస్ట్ చేసారు. దాదాపు 10 నెలలకు పైగా జైల్ లోనే ఉన్నారు. బయటికి వచ్చేందుకు అనేక సార్లు బెయిల్ పిటిషన్ లు దాఖలు చేసినప్పటికీ రిజెక్ట్ అవుతూ వచ్చాయి. హై కోర్టులో పలుమార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ ఇక్కడ ఊరట లభించలేదు. తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించగా అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తిరుపతన్నను గత ఏడాది 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో అదే సమయంలో మరో అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఉన్న సైతం పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ అనేకసార్లు లోయర్ కోర్టుతో పాటు హైకోర్టులోను బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకు ఎవరికీ పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు కాలేదు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. రాజకీయ ప్రత్యర్థులు, హైకోర్టు జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసినట్టు పోలీసులు ఆరోపణలు మోపారు.. వీటికి సంబంధించి కోర్టులో ఇంకా కేసులు నడుస్తూనే ఉన్నాయి. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందిన మొదటి వ్యక్తి తిరుపతన్న.. సుప్రీం కోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదల కానున్నారు.

## ఉక్రెయిన్, రష్యా వార్..

**మొదటిపేజీ తరువాయి...**

మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని పరిష్కరించే విషయంపై త్వరలో తాను రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడతానని తెలిపారు. ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. పుతిన్ తనతో మాట్లా డాలని అనుకుంటున్నారని, త్వరలోనే చర్చలు జరుగుతాయని వెల్లడి ంచారు. ఇదివరకే తాను జెలెన్‌స్కీతో చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపారు. వారు యుద్ధాన్ని ఆపాలని అనుకుంటున్నారని చెప్పారు. పుతిన్ కూడా ఇదే కోరుకుంటున్నారని భావిస్తున్నానని అన్నారు. ఈ విషయంలో తాము సహాయం చేస్తామని తెలిపారు. ఇదే క్రమంలో తన మొదటి విదేశీ పర్యటన గురించి ట్రంప్ వెల్లడించారు. బ్రిటన్ లేదా సౌదీ అరేబియాకు తన తొలి విదేశీ పర్యటన ఉండవచ్చని ట్రంప్ తెలిపారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

**మొదటిపేజీ తరువాయి...**

ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో.. 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభిం చింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51912 మంది కుటుంబ సభ్యులు లబ్ది పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకు న్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్‌పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను

## ఏసీబీ వలలో విద్యుత్ శాఖ ఏఈ

మెదక్: యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కళ్లకల్ విద్యుత్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. పరిశ్రమ యజమాని నుండి ఏఈ కృష్ణ ఇరవై వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. బాధితుడికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం కోసం ఏఈ ముప్పై వేలు డిమాండ్ చేసారు. ముందుగా పదివేలు తీసుకున్నాడు. మిగతా ఇరవై వేలు తీసుకుంటుండగా దొరికిపోయాడు.

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట

**మొదటిపేజీ తరువాయి...**

జగన్ కేసుల బదిలీకి నిరాకరించిన సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది. గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టు... రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరపు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టుకు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దు, కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేశారు. గతంలో ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం విచారించగా.. ఆ తర్వాత జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందుకు వెళ్లింది.

గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు కదల్లేదని.. ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ కూడా డిస్పోజ్ చేయలేదని రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బదిలీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు గత విచారణలోనే చెప్పిందని.. తాము ఇప్పుడు కేసు మానిటరింగ్ పూర్తి స్థాయిలో జరగాలని కోరుతున్నామని తెలిపారు. అయితే.. సీబీఐ కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ సీబీఐ అఫిడవిట్ దాఖలు చేసిందని దర్యాప్తు సంస్థ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. మరోవైపు.. ఈ కేసును హైకోర్టు మానిటర్ చేస్తోందని.. ఇంకా కేసు అక్కడ పెండింగ్‌లో ఉందని జగన్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. అన్నివైపులా వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం.. చివరకు రఘురామ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ద్విసభ్య ధర్మాసనం ఇవాళ తీర్పు ఇచ్చింది.

## సూర్యాపేటలో మరో పరువు హత్య

**మొదటిపేజీ తరువాయి...**

ప్రేమ పెళ్లిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారిని విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కులాంతర వివాహం చేసుకున్న బంటిపై భార్గవి సోదరుడు నవీన్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి ఫోన్ కాల్ అందుకున్న కృష్ణ భార్యకు ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లాడు. రాత్రి లేట్ అయినా కృష్ణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ నుండి పిల్లల మర్రికి వెళ్లే మూసి కెనాల్ కట్టపై కృష్ణ మృతదేహం పడి ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కృష్ణ బంధువులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగులు మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లు గుర్తులు కన్పిస్తున్నాయి. మృతుడి ఒంటిపై కమిలిన గాయాలున్నాయి. నిందితులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు. భార్గవి సోదరుడు కోట్ల నవీన్ హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కృష్ణ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ హత్యకు ప్రేమ వివాహమే కారణమా, లేక పాత కక్షలే కారణమా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక



న్యూఢిల్లీ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృ ద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించేం దుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత

**మొదటిపేజీ తరువాయి...**

సరిహద్దులకు ఎన్‌సీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగిం చాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యవత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

## సుప్రీంలో ఉదయనిధికి ఊరట

**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: సనాతన ధర్మంపై విమర్శలకు సంబఢించిన కేసులో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. సనాతన ధర్మంపై వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన మూడు రిట్ పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఇవి ఎలా పరిగణనలోకి తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ బేలా ఎం.త్రివేదీ, జస్టిస్ ప్రసన్న బి.వరాలేలతో కూడిన ధర్మాసనం.. ఈ పిటిషన్లను తోసిపుచ్చింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు. అనంతరం తన వ్యాఖ్యలు ఎవరి మనోభావాలు దెబ్బతీసే ఉద్దేశంతో చేసినవి కావని పేర్కొన్నప్పటికీ.. హిందూ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉ దయనిధిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మంథని, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియు-టిఎస్ మంథని మండల అధ్యక్షుడు దొంతుల కుమార్, ఉపాధ్యక్షులు ఉమా మహేష్ లు కోరారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి నేరుగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ పిఆర్టియు-టిఎస్ మంథని మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు మంథనిడిప్యూటీ తహసిల్దార్ గిరి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిఆర్టియు- టిఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీమ్ లో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 నుండి ప్రవేశ పెట్టడల జరిగిందని భద్రత లేని ఈ సిపిఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారన్నారు. దీని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఏదో కంటితుడుపు చర్యగా కొన్ని మెరుగులు అద్ది పాత పెన్షన్ పోలి ఉండేలా చూసి తమ ఉద్యోగులకు తేది 01.04.2025 నుండి యుపిఎస్ (సమీకృత పెన్షన్ స్కీమ్)ను అమలు చేయనున్నారన్నారు. అదే విధంగా రాష్ట్రాలను ఈస్కీమ్ అమలు చేయమని కోరే అవకాశం ఉందని అన్నా రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పి ఎఫ్ ఆర్ డి ఏ మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు ఏ విధమైన పెన్షన్ విధానాన్ని ఎంపిక చేసుకుంటారని ఆప్షన్ కోరగా సిపిఎస్ విధానం నుండి వైదొలగటానికి అవకాశం వచ్చినప్పటికీ నాటి తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 23,2014 నాటి 28 జీవో ద్వారా సిపిఎస్ విధానాన్ని కొనసాగించి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందని వాపోయారు.సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జారండ్‌మరియుహిమాచల్ ప్రదేశ్ రాష్ట్రా లలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విదంగా ప్రభుత్వానికి తెలియ జేయాలని తహసిల్దార్ ద్వారా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు- టిఎస్ జిల్లా కార్యదర్శి దొమ్మటి రవి, కేశవులు, సురేష్, శంకర్, సతీష్, రమేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నాచితకగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి చేస్తున్నారు. అడవిచుట్టూ ఉన్న గిరిజనులు కూడా తుపాకులకు భయపడి వారికి సలాం కొడుతున్నారు. అయితే ఎన్‌కౌంటర్లలో అందరూ నేలకు ఒరిగినా ఒక్క గిరిజనులు లేదా గిరిజన ప్రజలు కన్నీరు కార్చడం లేదు. కారణమేమంటే మావోలు ప్రజలతో సంబంధాలను వదులుకున్నారు. ప్రజలకు దూరంగా ఉంటున్నారు. ప్రజా ఉద్యమాలు ఆగిపయాయి. ప్రజల పక్షాన కొట్లాడడం లేదు. అందుకే మావోయిస్టు పార్టీ చివరి శ్వాస తీసుకుంటున్నది.నక్సలైట్ విముక్త భారత్ కోసం సాయుధ బలగాలు అత్యంత ధైర్యసాహసాలతో వందలాదిమంది మావోయిస్టులను నేల కూల్చారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణ స్పందన ఇది. మావోయిస్టులకు ఇక స్థానం లేదని, నక్సలిజం అంతరించిందని అన్నారు. తుపాకీతో రాజ్యం సాధించడం కల్ల అని తేలిపోయింది. భారత సైన్యం పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్న నేపథ్యంలో మావోయిస్టులు భారీ మూల్యం చెల్లించుకోకతప్పడం లేదు. దేశ సైనిక సంపత్తి,టెక్నాలజీ, ఇతర వనరులతో పోల్చితే మావోయిస్టు పార్టీకి ఉన్న బలం చాలా తక్కువని చెప్పక తప్పదు. అలాగే బయట దేశాల నుంచి అందే సహాయం కూడా బాగా తగ్గిపోయింది. రిక్రూట్‌మెంట్ కూడా ఆగిపోయింది. యువత ఉద్యోగాన్వేషణలో పడింది. చచ్చ ఇసాధించేకన్నా బతికుండగానే సాధించుకోవాలన్న పట్టుదలతో యువత కెరీర్‌పై దృష్టి పెట్టింది. నాటి పీపుల్స్ వార్... మావోయిస్టు పార్టీగా మారాక 'సైనికీకరణ'కు ప్రాధాన్యం పెరిగింది. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఏర్పాటు, కంపెనీలు, బెటాలియన్లు, ప్లాటూన్లు పెరిగాయి. దట్టమైన అడవుల్లో, సురక్షిత, దుర్భేద్యమైన ప్రాంతాల్లో మాత్రమే మావోయిస్టు గెరిల్లా ఆర్మీ సంచారం సాధ్యం. అందుకే మావోయిస్టులు ఛత్తీస్ గఢ్‌లోని అబూజ్‌మడ్‌ను బేస్ క్యాంపుగా మార్చుకొని సాయుధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అబూజ్ మడ్ అడవుల్లోకి ప్రభుత్వం వరుస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం అట్టుడుకుతోంది. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సరిహద్దుల్లో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో కనీసం 27మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి ఉన్నారు. ఆయన తలపై కోటి రూపాయల నజరానా ఉంది. నిఘా వర్గాల పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్‌ఒడిశాకు చెందిన సంయుక్త బలగాలు గరియాబంద్ జిల్లా పరిధిలోని కులహాడీ ఘాట్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సంయుక్త బృందాలు ఈ 30, సిఆర్‌పిఎఫ్, కోబ్రా 25 బెటాలియన్‌కు చెందిన జవాన్లు, సిఆర్‌పిఎఫ్ 65, 201 బెటాలియన్‌తో పాటు ఎస్ఓజి నువ్వా పాడ బృందం సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య అడపదడపా కాల్పులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ సమయంలో ఎస్ఎల్ఆర్ రైఫిల్‌తో పాటు పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మావోయిస్టు సంస్థ అధిపతి, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగింది. ఈ ఎన్‌కౌంటర్‌తో నక్సలిజానికి మరో గట్టి దెబ్బ తగిలిందని, నక్సల్స్ రహిత భారత్ నిర్మాణంలో భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సిఆర్‌పిఎఫ్, ఎస్ఓజి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఒడిశా -ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్‌లో 27 మంది నక్సలైట్లను మట్టుబెట్టారని అన్నారు. నక్సల్స్ రహిత భారతదేశం కోసం మన సంకల్పం, మన భద్రతా దళాల ఉమ్మడి ప్రయత్నాలతో నక్సలిజం తుదిశ్వాస విడిచిందంటూ తన వ్యాఖ్యానించారు. 2026 మార్చికల్లా చత్తీస్‌గఢ్ నక్సల్స్ రహిత రాష్ట్రం కాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ అన్నారు. పోలీసులు, సీఆర్ పీఎఫ్ జవాన్ల సాహసం వల్లనే ఇది సాధ్యమవుతోందని చెబుతూ వారికి శాల్యూల్ అన్నారు. నిరుడు వివిధ ఎన్ కౌంటర్లలో దాదాపు 219 మంది నక్సల్స్ హతమయ్యారు. ఇకపోతే ఇండియాలో మావోయిస్టు పార్టీ 'నూతన ప్రజాస్వామిక విప్లవ' లక్ష్యాన్ని చేరుకోగలదన్న ఆశలు ఎప్పుడో అడుగంటాయి. అందుకు తగిన వాతావరణం కూడా లేకుండా పోయింది. ప్రజలంతా సొంతంగా భూమికోసం, భుక్తి కోసం పోరాడుతున్నారు. వారికి అండగా మావోయిస్టులు ఎక్కడా కానరావడం లేదు. తాజా పరిస్థితుల్లో ఉనికి అన్నది మావోయిస్టులకు ఒక సవాల్ అని చెప్పక తప్పదు. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుందన్న నినాదానికి కాలం చెల్లింది. విప్లవ యుద్ధం అనేది ప్రజలను సమీకరించడం ద్వారా, వారిపై ఆధారపడటం ద్వారా మాత్రమే సాధించగలం. అయితే ఈ దేశంలో మావోయిస్టు పార్టీ చేస్తున్న పోరాటాల్లో ప్రజల భాగస్వామ్యం లేకుండా పోయింది. ప్రజలతో సంబంధం లేకుండా చేస్తున్న పోరాటాలకు కాలం లేదన్న విషయం బలపడిపోయింది. చెల్లదని కూడా తేలిపోయింది. మావోయిస్టులు బాగా బలపడ్డ సందర్భాల్లో ప్రభుత్వాలు ఇంత శక్తిమంతంగా లేవు. అలాగే ప్రజలు కూడా బలంగా మావోయిస్టుల వెంట నడిచారు. మేధావులు, పత్రికలు కూడా అండగా నిలిచాయి. ఏ విప్లవమైనా ప్రారంభించే ముందు పరిస్థితులను సంపూర్ణంగా అధ్యయనం చేసి అంచనా వేయాలని కూడా మార్క్స్, ఎంగెల్స్ చెప్పారు. అలాంటి అంచనాల్లోనూ మావోయిస్టు పార్టీ విఫలమైందన్న భావన కలుగుతోంది. ప్రపంచంలో సోషలిస్టు శిబిరాలు కూలిపోయాక, పెట్టుబడిదారీ వ్యవస్థ, స్వేచ్ఛా వాణిజ్యం వర్ధిల్లుతున్నవి. ఈ దశలో భారతదేశంలో విప్లవం విజయవంతం కావడంపై అనుమానాలు సహజం. విప్లవం పతాక స్థాయికి చేరడానికి భారత్ చాలా దూరంలో ఉన్నది. విప్లవకారులు అత్యుత్సాహంతో కేవలం సాయుధ పోరాటాన్ని మాత్రమే ఆశ్రయించారన్న విమర్శలున్నవి. ప్రజలకు దూరంగా చేసే పోరాటం ఎప్పటికీ నిలబడదు. ప్రజాస్వామ్యంలో ప్రజలను దూరం పెట్టిన రాజకీయ పార్టీలే మట్టి కరుస్తున్నాయి.



మిర్యాలగూడ, యదార్ధవాది పతినిధి, జనవరి 27: గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా విశిష్ట సేవలు అందిస్తున్న మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు ఉత్తమ తహసిల్దార్, ఉత్తమ సహాయ ఎన్నికల ఓటు నమోదు అధికారిగా అవార్డు, ప్రశంస పత్రం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నుంచి అందుకున్న సందర్భంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి.అస్లాం, రంగా శ్రీనివాస్, కె.నాజీముద్దీన్, ప్రభ వెంకన్న,బొంగారాల మట్టయ్య,మందా సైదులులు శాలువాతో సత్కరించారు. మిఠాయి పంపిణీ చేసారు. అదేవిధంగా సమాచార హక్కు వికాస సమితి మిర్యాలగూడ మండల అధ్యక్షులు ఎండీ కలీమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. విధి నిర్వహణలో ప్రభుత్వ నిబంధనల పాటిస్తూ నిక్కచ్చిగా వ్యవహరించడంతో పాటు పౌర సేవలు అందించడం పట్ల వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండీ సల్మాన్ పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో గిలైన్ బారె సింద్రోమ్ కలకలం

## కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా వ్యాప్తి
## సోలాపుర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మరణం

ముంబయి, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: మహారాష్ట్రలో గిలైన్ బారె సిండ్రోమ్ కలకలం సృష్టిస్తోంది. తాజాగా సోలాపుర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మరణించగా.. అందుకు జీబీఎస్ కారణమని అనుమానిస్తున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుంది. దాని బారిన పడిన వ్యక్తుల్లో డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆ ఇన్ఫెక్షన్‌కు రోగనిరోధక వ్యవస్థ ప్రతిస్పందించే క్రమంలోనే జరిగే పొరపాటే కొందరిలో జీబీఎస్‌కు దారితీస్తుంది. ప్రతీ వెయ్యి మందిలో ఒకరికే ఈ పరిస్థితి ఎదురవుతుంది.పుణెలో ఇప్పటివరకు నమోదైన జీబీఎస్ కేసుల సంఖ్య 101కి చేరుకుంది. వారిలో 16 మంది వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నారు. మృతిచెందిన వ్యక్తి కూడా పుణెలోనే చికిత్స పొందాడు. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది. ఆ రుగ్మత బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డయేరియాకు కారణమయ్యే కాంపిలోబ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా జీబీఎస్‌కు కారణం కావొచ్చని వైద్యులు అనుమానిస్తున్నారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు. బాధితుల్లో 80 శాతం మంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఆరు నెలల్లో స్వతహాగా నడవగలరు. మరికొంతమందికి మాత్రం ఆ సమయం ఏడాది లేక అంతకంటే ఎక్కువ కూడా కావొచ్చు. ఈ చికిత్స ఖర్చుతో కూడుకున్నది. ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఒక్కొక్కటి వేలల్లో ఉంటాయి. దీనిని దృష్టిలోపెట్టుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రోగులకు ఊరట కలిగించే ప్రకటన చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా జీబీఎస్ చికిత్స అందిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

# చైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్

హైదరాబాద్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోహెడ మండల కురుమ సంఘం అధ్యక్షులు తంగళ్ళపల్లి మాజీ ఎంపిటిసి కోనే శేఖర్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం మండల కేంద్రంలో నిర్వహించుకోవడం కోహెడ మండల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు మా కుర్మజాతికి గర్వకారణం అన్నారు.తొలి అమరుడు దొడ్డి కొమురయ్య భూమికోసం భుక్తి కోసం తెలంగాణ రాష్ట్ర విముక్తి పోరాడిన మహనీయుడు ఆయన పోరాట స్ఫూర్తితో మనమందరం ముందుకు సాగాలన్నారు దొడ్డి కొమురయ్య విగ్రహ నిర్మాణానికి సహకరించిన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు దాతలకు,ప్రజా నాయకులకు మండల కురుమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మండల కురుమ సంఘం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ రాష్ట్ర, జిల్లా ,మండల కురుమ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు కోహెడ కురుమ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోహెడ మండల సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజ్‌ఉ ,పాధ్యక్షులు తిరుపతిరెడ్డి ,కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్త చిగిరి కొమురయ్య కురుమ,రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు జిందం రాజ మల్లయ్య జిల్లా అధ్యక్షులు కోరే ఎల్లయ్య,కోహెడ కురుమ సంఘం అధ్యక్షులు చుక్క అశోక్, గౌడ రాజకుమార్,బోడపట్ల తిరుపతి హుస్నాబాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఏగిడి ఐలయ్య, రాజిరెడ్డి ,పొన్నాల లక్ష్మయ్య , ఖమ్మం వెంకటేశం, యాద అశోక్, మంద ధర్మయ్య ,పెరుగు నరేందర్ రెడ్డి ,గవ్వ వంశీధర్ రెడ్డి ,కొత్తూరు మనోహర్ గొరిటాల లక్ష్మణ్ ,జగన్ రెడ్డి,శెట్టి సుధాకర్,బందెల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, స్వచ్ఛంద సంస్థ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,సామాజిక సేవకులు వలస సుభాష్ ,వివిధ గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు మండల కురుమ సంఘం నాయకులు యాదవ సంఘం నాయకులు సంతోష్ యాదవ్, వెంకటస్వామి,జగన్,గోవింద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తిరునగరు గంగాధర్ సేవలు చిరస్మరణీయం



మిర్యాలగూడ, యదార్ధవాది ప్రతినిధి, జనవరి 27: నల్గొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్వాతంత్ర సమరయోధుడు, మాజీ సర్పంచ్ స్వర్గీయ తిరునగరు గంగాధర్ 5 వ వర్ధంతి సందర్భంగా సోమవారం రాజీవ్ చౌక్ వద్ద గల గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ లు కాంగ్రెస్ పార్టీ కోసం చివరి శ్వాస వరకు గంగాధర్ పనిచేశారన్నారు.మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి ,బడుగు బలహీనవర్గాల ప్రజలకు అండగా ఉన్న వ్యక్తి అని గంగాధర్ సేవలను కొనియాడారు. తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి భార్గవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దైదా సంజీవరెడ్డి.పగిడి రామలింగయ్య,మెరుగు రోశయ్య,ఉబ్బపల్లి సోములు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నర్సిరెడ్డి జిల్లా నాయకులు చిలుకూరి బాలు, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు మాజీ వైస్ చైర్మన్ మగ్దూం పాషా,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ ఖాదర్ అంబటి సోమయ్య పెద్ది శ్రీనివాస్ గౌడ్ సైదులుబాబు మెరుగు శ్రీను మన్నెం లింగారెడ్డి టిఆర్ఎస్ నాయకులు ఇలియాస్ ఖాన్ మజీద్ పిన్నబోయిన శ్రీనివాస్ అయిల వెంకన్న రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, చిల్లంచర్ల శ్రీనివాస్ తాజా మాజీ కౌన్సిలర్స్ ఆయిల్ శ్రీను.ఉదయభాస్కర్ సలీం గోవింద్ రెడ్డి బంటు రమేష్ మలగం రమేష్ నవాబ్ అమృత సత్యం కోల వెంకన్న జలంధర్రెడ్డి బీజేపీ నాయకులు చిలుకూరి శ్యామ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 55 లక్షలకు కిడ్నీ... దాతకు 5 లక్షలతో సరి

## 9మందిని అరెస్టు చేసిన పోలీసులు



హైదరాబాద్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: హైదరాబాద్ కిడ్నీ రాకెట్ కేసులో సంచలన విషయాలు నమోదవుతున్నాయి. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆసుపత్రిపై ఆకస్మిక దాడి చేసిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ముఠాలో కీలకంగా వ్యవహరించి పరారీలో ఉన్న ఇద్దరు వైద్యులు, నలుగురు బ్రోకర్ల కోసం గాలిస్తున్నారు. ఒక కారు, 5 లక్షల నగదు, పది ఫోన్లు, సర్జరీ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిరుపేదలే టార్గెట్‌గా కిడ్నీ కాలాడీలు రెచ్చిపోయినట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది. 2023 నుంచి ఇప్పటివరకూ దాదాపు 90 కిడ్నీమార్పిడి ఆపరేషన్లు చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కిడ్నీదాతలు, గ్రహీ తలతోపాటు వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి ఈముఠా కిడ్నీ రాకెట్ నడిపినట్లు గుర్తించారు. ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు 55లక్షలకు పైగా తీసుకున్నట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది.హైదరాబాద్‌కు జనని ఆస్పత్రికి చెందిన డాక్టర్ సిద్ధంశెట్టి అవినాశ్ కు విశాఖకు చెందిన లక్ష్మణ్ పరిచయమయ్యాడు. కిడ్నీరాకెట్‌కు సహకరిస్తే? ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు 2.5 లక్షలు ఇస్తామని, దాతలు, గ్రహీతలు, వైద్య బృందాన్ని తామే తీసుకొస్తామని ఆఫర్ ఇవ్వడంతో కిడ్నీ రాకెట్‌కు సహకరించాడు. అవినాశ్‌కు చెందిన జనని ఆసుపత్రిలో 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు 40-50 వరకు కిడ్నీ మార్పిళ్లు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. అయితే పలు సమస్యలతో జనని ఆసుపత్రిని 2024 జూన్‌లో మూసేసిన అవినాశ్.. తర్వాత సరూర్‌నగర్ లోని అలకనంద ఆసుపత్రి ఎండీ సుమంత్‌తో టైఅప్ పెట్టుకున్నాడు. తర్వాత ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవినా శ్ లక్ష, సుమంత్ లక్షన్నర చొప్పున పంచుకున్నారు. అలకనంద ఆస్పత్రిలో గతేడాది డిసెంబరులోనే దాదాపు 20కిపైగా కిడ్నీమార్పిడి ఆపరేషన్లు జరిగినట్లు తెలుస్తోంది.అంతేకాదు నగరంలోని జనని, అలకనంద, అరుణ ఆస్పత్రులతో పాటు పలు ఆస్పత్రుల్లో మొత్తంగా 90 ఆపరేషన్లు చేసిన పోలీసులు నిర్ధారించారు. కిడ్నీల దందాలో ఆరితేరిన విశాఖకు చెందిన పవన్, అతడి అనుచరుడు పూర్ణ సహాయంతో వేరు రాష్ట్రాల నుంచి వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి కిడ్నీ రాకెట్ నిర్వహించారని పోలీసులు చెబుతున్నారు. ప్రధాన ముద్దాయి పవన్ కనుసన్నల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోనూ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసినట్లు తేల్చారు. మరోవైపు పవన్ ముఠా ఒక్కో మార్పిడికి కిడ్నీ గ్రహీతల నుంచి 55 లక్షలకుపైగా వసూలు చేసి.. దాతకు 5 లక్షలు, జనని ఆస్పత్రి నిర్వాహకుడు అవినాశ్‌కు రెండున్నర లక్ష, ఆపరేషన్ చేసిన వైద్యులకు 10 లక్షలు, థియేటర్ సహాయకులు ఐదుగురికి 30 వేల చొప్పున పంచేవారని పోలీసులు ఎంక్వైరీలో తేలింది. పరారీలో ఉన్న పవన్ కోసం గాలిస్తున్న పోలీసులు కిడ్నీ రాకెట్ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్నారు. మరిన్ని వివరాలు రాబట్టేందుకు స్పెషల్ టీంతో దర్యాప్తు చేస్తున్నారు.

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అభినందించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో వేబెక్స్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి మరియు ప్రతిష్టాత్మక పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో కొన్ని తప్పులు జరిగినట్లు దృష్టికి రావడం జరిగిందని అధికారులు చేసుకొని వారు ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, డిఇఓ అశోక్ ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి డబ్ల్యు నరసింహారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్ , అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సన్మాన మహోత్సవం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఆత్మీయ వేడుకోలు సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడిచిన ఐదు సంవత్సరాలు సూర్యాపేట పట్టణ అభివృద్ధికి నాకు సహకరించిన కౌన్సిల్ పాలకవర్గానికి మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాలకవర్గం సూర్యాపేట చరిత్రలోనే ఎంతో ఆదర్శంగా ఉంటుంది అని అన్నారు. ఎందుకంటే కరోనా వ్యాధి వ్యాపిస్తున్న లెక్కచేయకుండా ప్రజల్లో ఉండి ప్రజల ప్రాణాలు కాపాడి అదేవిధంగా ఎన్నో నిలిచిపోయే ఉన్నత కార్యాలయాలు, మెడికల్ కాలేజ్ మీనీ ట్యాంక్ బండ్ లాంటివి మరెన్నో నిర్మించి సూర్యాపేటకు బహుమతిగా అందించాము అని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజల్లో ఎలా ఉన్నారో ఇకపై కూడా ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను నెరవేరుస్తూ మరల ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి కౌన్సిల్ పాలకవర్గంలో నిలుస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. తదన అనంతరం కౌన్సిలర్ అందరూ వారి వారి అనుభవాలను తెలియజేస్తూ వారిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ గౌరవ కౌన్సిలర్ల పదవీకాలం తీరిన మీరు చింతపడాల్సిన అవసరం లేదు మీరు ప్రజలకు అధికారులకు మార్గదర్శకులుగా ఉంది ప్రజల సమస్యలు ఎప్పుడు తీసుకువచ్చిన వాటిని నెరవేర్చుటకు నేను మా అడ్మినిస్ట్రేటివ్ మీకెప్పుడు అందుబాటులో ఉంటాము అని కమిషనర్ అన్నారు. తదనంతరం గౌరవ కౌన్సిలర్లు అందరికీ సన్మానం చేసి వారి చిత్రపటాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈ ఈ కిరణ్, డి ఈ సత్య రావు, రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ ఐ గౌస్, టిపిఓ సోమయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక. యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: పెండింగ్ లో ఉన్న రెవెన్యూ భూముల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ సభ్యులు అక్బర్ పేట భూంపల్లి మండల తహసీల్దార్ చంద్రశేఖర్ కలిసి విన్నవించారు.ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కలిసి పలు రకాల రెవిన్యూ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు.గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలు కొత్తగా వచ్చే భూమాత చట్టంలో పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ముందు రైతు భరోసా,ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను పేదప్రజల అందించేలా చూడాలని కోరారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం, రైస్ మిలర్లలో జరుగుతున్న మోసాలను గుర్తించి రైతులకు ఉపశమనం కలిగించాలని అన్నారు.తదనంతరం భూంపల్లి ఎస్ఐ వడ్లకొండ హరీష్ గౌడ్ ను రోడ్డు భద్రత , అక్రమ రవాణా, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎల్ఈడి ల ద్వారా అవగాహన చేయాలని సూచించారు. తదనంతరం ఎమ్మార్వో చంద్రశేఖర్, ఎస్ఐ హరీష్ గౌడ్ లను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కుంబాల రవీందర్, జిల్లా సెక్రటరీ భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా ఈసీ మెంబర్లు బండమీది మల్లయ్య, దుబ్బాక పర్శారాములు, తదితరులు ఉన్నారు

# జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హుజూర్నగర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ నామినేషన్ల ప్రక్రియ తాజా మాజీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణ లో ప్రస్తుత అధ్యక్షులు మా శెట్టి అనంతరాములు అధ్యక్షతన నామినేషన్ల ప్రక్రియ నిర్వహించగా జిల్లా అధ్యక్షులుగా ఎవరు ముందుకు రాక పోవడంతో వెంపటి వెంకటేశ్వరరావు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఎన్నికల షెడ్యూల్ ఫిబ్రవరి 2 వరకు ఉండడంతో ఆరోజు అధికారికంగా ప్రకటించనున్నారు. అనంతరం మిగతా కమిటీని ఎన్నుకొని ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుపనున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నా వంతుగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకరించిన ఆర్యవైశ్య సంఘ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని నెమికల్లు గ్రామంలో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయ పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించారని కొనియాడారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరిపెల్లి జగన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఎడవల్లి కార్తీక్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు జలగం సైదులు మాదిగ, ఎడవెల్లి పవన్ మాదిగ, బొల్లెపాక మహేష్ మాదిగ, జలగం మల్లయ్య మాదిగ చెరుకుపల్లి ఎల్లయ్య మాదిగ, చెరుకుపల్లి గురయ్యా మాదిగ, జలగం నాగయ్య మాదిగ,ఆకారపు సైదులు మాదిగ, బత్తుల బిక్షం మాదిగ, ఎడవల్లి పండు మాదిగ, పాల్గొన్నారు.

# 38వ జాతీయస్థాయి రోడ్డు సైక్లింగ్ గేమ్స్ కు స్నేహ ఎంపీక

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: 38వ జాతీయస్థాయి ఉమెన్స్ రోడ్ సైకిల్ గేమ్స్ కు సిద్దిపేట ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న కే స్నేహ ఎంపికైనట్లు శిక్షకులు సంజీవ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఉత్తరాఖండ్ లో జరగబోయే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇక్కడ సెంటర్ లో శిక్షణ పొందుతున్న వారికి లేటెస్ట్ ఎక్విప్మెంట్స్ ఉంటే జాతీయస్థాయిలో పథకాలు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని, దాతలు ఎవరైనా ఉంటే సహకరించాలని ఆయన కోరారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్నేహను రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, విజయ కాంతారావు, మల్లారెడ్డి, దత్తాత్రేయ, విజయ భాస్కర్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, వెంకట నరసయ్య, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సౌందర్య, పిడి సుజాత, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు రామేశ్వర్ రెడ్డి, కాటం శ్రీనివాస్, ప్రవీణ్, విజయ్, తదితరులు అభినందించారు.

# గ్రామ మండల మహాసభలకు సిద్ధం కండి




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: ఫిబ్రవరి నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ మండల గ్రామ మహాసభలకు సిద్ధంగా కండి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మబిక్షం భవనంలో ఎల్లావుల రాముల అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారతదేశ గడ్డపై వందేళ్ళ మహోజ్వల పోరాటాల, త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని కొనియాడారు. స్వతంత్ర నా జన్మ హక్కు అని పోరాటాలు జరుగుతున్న క్రమంలో 1925 డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించిందని దేశంలో దోపిడీ లేని, అంతరాలు లేని, సమ సమాజం స్థాపన కోసం పెట్టుబడిదారి విధానాలను వ్యతిరేకంగా కార్మిక, కర్షక ప్రజాధోపిడి పాల్పడుతున్న వర్గాలను వ్యతిరేకంగా మార్క్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ నిరంతరం అన్ని రంగాలలో కార్మిక శ్రేయస్సు కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన పార్టీ సిపిఐని అన్నారు. గ్రామ గ్రామాన మండలాలలో మహాసభలు జరుపుకోవాలని జిల్లా రాష్ట్ర జాతీయ మహాసభలకు సిద్ధంగా ఉండాలని సిపిఐ పార్టీ శ్రేణులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, ఎల్లంల యాదగిరి, కృష్ణారెడ్డి, డి మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తొట్ల ప్రభాకర్, మూరగుండ్ల లక్ష్మయ్య, ఖమ్మం పాటీ రాము, కొండ కోటయ్య, రెమిడీల రాజు, దొడ్డ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవో కు కన్స్యూమర్ ఫోరం అభినందన

**- విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఎంఈవో కృషి అభినందనీయం**




దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 27: అక్బర్ పేట భూంపల్లి మండలంలో జిల్లా స్థాయిలో విద్యా సంస్కృతి సంబరాలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి వున్న నైపుణ్యాన్ని వెలికితీయడంతో విశేష కృషి చేసిన ఎంఈవో అంజాగౌడ్ ను కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ సన్మానించారు. ఈ మేరకు సోమవారం అక్బర్ పేట భూంపల్లి ఎంఈవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా చదువుతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా వారిలోని నైపుణ్యాన్ని మెరుగుపర్చడానికి విద్య సంస్కృత సంబరాలు నిర్వహణ ,గత కొన్ని సంవ్సరాలుగా పోతారెడ్డిపేట ప్రైమరీ పాఠశాలను, మాదన్నపేట ప్రైమరీ స్కూల్స్ అభివృద్ధికి పాటుపడుతున్న ఎంఈవో కృషి అభినందనీయమని కొనియాడారు.బడి ఈడు పిల్లలు బడులో ఉండాలని, ఇటుక బట్టి, హోటళ్ళు, ఇతర పరిశ్రమల్లో పని చేసే బాలకార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలో పెద్దయెత్తున విద్యా సంస్కృతిక సంబరాలు నిర్వహణ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సేవలు అభినందనీ యమని టీసీఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్ కొనియాడారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా సెక్రటరీ భాస్కర్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్లు బండమీది మల్లయ్య, దుబ్బాక పర్శారాములు, తదితరులు ఉన్నారు.

కొద్దిరోజులకే కాంగ్రెస్ లో చేరారు. అంతేకాదు? పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా కూడా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండగా?. కొద్దిరోజులుగా ఆయనవ్యవహరిస్తున్న తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో చర్చనీయాంశంగా మారింది.దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం కూడా కాంగ్రెస్ పార్టీతో ముడిపడి ఉంది. గతంలో ఆ పార్టీ తరపున పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన? మంత్రిగా కూడా పని చేశారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో మంత్రి అయ్యారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడిన దానం నాగేందర్?.. బీఆర్ఎస్ పార్టీలో చేరారుబీఆర్ఎస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ 2018 ఎన్నికల్లో టికెట్ దక్కించుకున్నారు. బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిపై 28,402 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత పార్టీలో కీలకంగా మారారు. అంతేకాకుండా? 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరపున విక్టరీ కొట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డిపై 22,010 ఓట్ల తేడాతో నెగ్గారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా? బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ కు కు తెరలేపింది. దీంతో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్? కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం

రేపాయి.గత కొద్దిరోజులుగా దానం నాగేందర్ తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. దీనికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత? హైదరాబాద్ లోని చెరువులు, నాలాలను రక్షించటమే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది. సీఎం రేవంత్ ఆలోచనలతో ఏర్పాటైన హైడ్రాను? ప్రభుత్వంలోని కీలక నేతలంతా స్వాగతిస్తూ వచ్చారు. అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే దానం తీరు సెపరేట్ గా ఉందనే చెప్పొచ్చు. ఆయన నియోజకవర్గ పరిధిలో జరిగిన హైడ్రా కూల్చివేతలను దానం తీవ్రంగా ఖండించారు. ఇలాంటి పనులతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటూ కూడా హితవు పలికే ప్రయత్నం చేశారు తాజాగా చింతల్ బస్తీలో జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్ పాత్‌లు ఆక్రమణలను తొలగించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే దానం అక్కడికి చేరుకున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. తన పర్మిషన్ లేకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నిబంధనల మేరకే కూల్చివేతలు చేస్తున్నట్లు అయితే ముందుగా ఓల్డ్ సిటీ నుంచి ప్రారంభించాలంటూ హితవు పలికారు. అక్కడ కూల్చివేతలు చేసిన తర్వాత తన నియోజకవర్గానికి రావాలంటూ కామెంట్స్ చేశారు. తాను హైదరాబాద్ వాడినే ఇక్కడ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోనంటూ దానం నాగేందర్ వార్నింగ్ ఇచ్చారు.



కూల్చివేతల విషయంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానని? అప్పటివరకు ఆపాల ని కోరారు.నిజానికి నగరంలో హైడ్రాతో పాటు జీహెచ్ఎంసీ కూల్చివే తల విషయంలో దానం నాగేందర్ చాలా సీరియస్ గా స్పందిస్తున్నా రు. అధికారులను తీవ్రస్థాయిలో మందలిస్తున్నారు. కూల్చివేతల నిర్ణయం సరికాదని? ఇలాంటి వాటితో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనే అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేస్తున్నారు.కొద్దిరోజుల కిందట ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫార్ములా ఈరేస్ కేసుపై స్పందించారు. ఫార్ములా ఈరేస్ తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. కేటీఆర్ అరెస్ట్ అంశంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ కూడా రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఫార్ములా ఈరేస్ కేసులో విచారణ జరుగుతున్న సమయంలో? ఎమ్మెల్యే దానం చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారాయనే చర్చ కూడా వినిపించింది.మొత్తంగా అధికారపక్షంలో ఉన్న దానం నాగేందర్ తీరుపై ఆ పార్టీ నేతల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్నాయనే చెబుతున్నారు. ఎమ్మెల్యే దానం తీరు స్వపక్షంలో విపక్షంలా ఉందనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి?!

ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్( టిపిటిఎల్ఏ ) అధ్యక్షునిగా ఆదివారం జమ్మికుంట లోటస్ పాండ్ స్కూల్లో జరిగిన ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా మొత్తం ఓట్లు 479కి కాను 433 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో రహమాన్ కి 233 ఓట్లు, స్వర్ణలతకి 102 ఓట్లు, జగన్ కి 85 ఓట్లు వచ్చాయి. మొహమ్మద్ రహమాన్ తమ సమీప అభ్యర్థి పైన 131 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఈ ఎలక్షన్ కి ఎన్నికల అధికారి గా డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ,కొండ విజయ్,చుక్క భాస్కర్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, చింతం రాజేందర్, మేకల శ్రీనివాస్ యాదవ్ లు వ్యవహరించారు. ఎన్నికల్లో జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు లెక్చరర్ అందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన రహమాన్ ని కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కార్మిక సంఘ నాయకుడు సామ్రాజ్యం, లు అభినందించారు.ఈ సందర్భంగా అధ్యక్షునిగా గెలుపొందిన రహమాన్ మాట్లాడుతూ నన్ను నమ్మి భారీ మెజారిటీతో గెలిపించిన నా టిపిటిఎల్ఎ కుటుంబ సభ్యులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న, ఎన్నికల్లో నేను మీకు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేర్చి సంఘ అభివృద్ధి కోసం సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని, నన్ను గెలిపించిన మిత్రులు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

కమాన్‌పూర్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సోమవారం టి ఆర్ టి యు నాయకులు మండల తహసిల్దార్ ముస్త్యా ల వాసంతికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ (పాత పెన్షన్) అమలు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏకీకృత పెన్షన్ స్కీమ్ ఓ పి ఎస్ అమలు చేయాలని నిర్దేశించిన సందర్భంలో మన రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ వైపు వెళ్లకుండా సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని కోరుతూ. టి ఎస్ పి ఆర్ టి యు కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి కి భోజన విరామ సమయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ కమాన్ పూర్ మండల అధ్యక్షులు గసిగంటి రమేష్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేరుగు రాజమౌళి , మండల అసోసియేట్ అధ్యక్షులు సూది రెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సతీష్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంద సతీష్ పాల్గొన్నారు .



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**అసలైన అర్హులకే ప్రభుత్వ పథకాలు అమలు**
**అర్హులెవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు**
**అభయహస్తం ప్రభుత్వ పథకాల మంజూరు నిరంతర ప్రక్రియ**
**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పెగడపల్లి, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అసలైన అర్హులకే ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని, అర్హులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అభయ హస్తం పథకాల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు. నాలుగు పథకాలను మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి, గ్రామంలో అర్హులైన 68 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు, 87 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 345 మందికి రైతు భరోసా,54 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మంజూరు ప్రొసీడింగ్స్ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేసే బాధ్యత నాది అని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చారు. నాలుగు పథకాల అమలులో భాగంగా మండలంలోని ల్యాగలమర్రి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేశామని, ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా ఆత్మీయ భరోసా,రైతు భరోసా,నూతన రేషన్ కార్డుల జారీ అమలు చేస్తున్నామని, ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ నెల ఇరవై ఆరు నుంచి నాలుగు పథకాలు అమలు చేస్తామని మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్నామని అన్నారు.అసలైన అర్హులకే పథకాల అమలు జరుగుతుందని అర్హులు ఎవరు కూడా బాధ పడాల్సిన అవసరం లేదని అర్హులు అందరికీ పథకాలు అమలు చేసే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని, భూమి లేని వారికి ఎలాంటి లబ్ధి చేయలేదని కానీ మా ప్రభుత్వం భూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్ ఎల్ మనోహర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ రవీందర్, డిప్యూటీ తహశీల్దార్ లాస్య శ్రీ, ఎంపీఓ మహేందర్,మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఏఈఓ మల్లేశం, ఆర్ఐ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఒరుగల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, దీకొండ మహేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు



గోదావరిఖని, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: స్థానిక 46వ డివిజన్ కాకతీయ నగర్ లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో బాబా దర్బార్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక ప్రధాన చౌరస్తా నుండి సందల్ గంధం ఊరేగింపు కార్యక్రమం చౌరస్తా నుండి లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ తిరుమల్ నగర్ రమేష్ నగర్ మీదిగా ఊరేగింపు కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా భక్తులు కోలాటాల నిత్యాలతో ఊరేగింపు పాల్గొనిదర్బార్ లోకి తీసుకోవచ్చు ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహిస్తారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే రేపు 28-01-2025 రోజున ఉదయం 8 గంటల నుండి కూల్ పుణ్యా వచనం భజనలు ప్రార్థనలు కార్యక్రమము ఉంటుంది ఇందులో కులమాతాలకు అతీతంగా భక్తులు పాల్గొని బాబా ఆశీర్వాదం తీసుకోవాలని సతీష్ రావు అన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## కౌన్సిలర్ పోనగంటి రాము కు వార్డు ప్రజలు ఘన సన్మానం..



జమ్మికుంట, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: జమ్మికుంట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ పోనగంటి రాము, కు వార్డు ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కాంసెట్టి మల్లయ్య, మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా సేవలందించి ప్రజల మననలు పొందారాని వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. తన వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్లా కలెక్షన్ ఇచ్చి సౌకర్యం కల్పించారు. మోత్కులగూడెం గ్రామానికి సంబంధించిన వైకుంఠధామం వెళ్లడానికి గతంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని దాన్ని దృష్టిలో పెట్టుకొని సిసి రోడ్డు నిర్మాణం కోసం 35 లక్షల రూపాయలు మున్సిపాలి నుండి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్డు వేసి ప్రజల సౌకర్యార్థం కోసం తీసుకొచ్చారని అన్నారు. ఐదు సంవత్సరాలుగా వార్డు ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో పొనగంటి కొమరయ్య, పొనగంటి శ్రీధర్, జెమిని సురేష్, సతీష్, సురేష్, రాము, విష్ణువర్ధన్, వార్డులోని యువకులు ప్రజలు పాల్గొన్నారు..

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి



**రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి**
**ఖమ్మం లోని 15వ డివిజన్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు.పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమం కోసం



ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ముంబై, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: విమాన ప్రయాణీకులకు మోడీ సర్కార్ భారీ కానుక ఇవ్వనుంది. ఎయిర్‌పోర్టులో విమాన ప్రయాణికులకు తక్కువ ధరకే ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. ప్రయాణికుల బడ్జెట్‌కు తగ్గట్టుగా స్నాక్స్, టీ, కాఫీ, నీరు విమానాశ్రయంలో అందుబాటులో ఉంటాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం.. విమానాశ్రయంలో 'కియోస్క్'లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు ప్రయాణికులు దేశంలోని విమానాశ్రయాల్లో టీ, సమోసా, అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలను తక్కవ ధరలకు పొందగలుగుతారు. విమానాశ్రయాలలో ఆహారం, పానీయాల ధరలు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటాయి.. అయితే ప్రభుత్వం ఇప్పుడు దానిని అందుబాటులోకి తీసుకురావడానికి కొత్త పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద ప్రయాణీకులకు 60-70 శాతం తక్కువ ధరలకు ఆహారం, పానీయాలు లభిస్తాయి. దీని లక్ష్యం ప్రయాణీకులకు ఖరీదైన ఆహారం నుండి ఉపశమనం కలిగించడమని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు. ఎకానమీ జోన్ పరిధిలోని విమానాశ్రయాలలో తక్కువ రేట్లకు టీ, నీరు, అల్పాహారం, సమోసా, ఇతర ఆహార పదార్థాలను పొందుతారు. ఉదాహరణకు, ప్రస్తుతం విమానాశ్రయాల్లో టీ ధర రూ.125 నుంచి రూ.200 వరకు ఉండగా, ఎకానమీ జోన్‌లో అదే టీ రూ.50 నుంచి 60కి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా సమోసాలు, బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు కూడా 60-70 శాతం తక్కువ ధరకే లభిస్తాయి. ఈ పథకం కింద విమానాశ్రయంలో కౌంటర్ సిస్టమ్ ఉంటుంది. ఇక్కడ ప్రయాణికులు తమకు ఇష్టమైన వస్తువులను స్వయంగా ఎంచుకోవచ్చు. అయితే, విమానాశ్రయంలో సీటింగ్ ఏర్పాటు ఉండదు, అంటే ప్రయాణీకులు ఇక్కడ నుండి కొనుగోలు చేసిన వస్తువులను ప్యాక్ చేసి "ఆన్ ది గో" తీసుకోవచ్చు. దీనర్థం ప్రయాణీకులు త్వరగా ఆహారాన్ని పట్టుకుని, ఆపై వారి ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ఖరీదైన ఖర్చులను తగ్గించడం, ప్రయాణీకులకు డబ్బులను ఆదా చేయడం లక్ష్యంగా ఈ ఏర్పాటు చేయబడింది. విమానాశ్రయంలో ఆహారం చాలా ఖరీదైనదని.. ఇది తమ జేబులకు భారంగా ఉందని చాలా మంది ప్రయాణికులు వాపోతున్నారు. విమానాశ్రయాల్లో ఎకానమీ జోన్‌లను ముందుగా కొత్తగా నిర్మించే విమానాశ్రయాల్లో ప్రారంభించనున్నారు. ఈ ఎయిర్‌పోర్ట్‌లు ఈ రకమైన కౌంటర్ సిస్టమ్‌కు తగినంత స్థలం ఉండే విధంగా రూపొందించబడతాయి. దీని తరువాత, పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్‌లకు అనువైన స్థలాలను గుర్తించి, దానిని అమలు చేస్తారు. ఈ పథకం ముందుగా అధిక సంఖ్యలో ప్రయాణికులు ఉన్న పెద్ద విమానాశ్రయాలలో అమలు చేయబడుతుంది. తరువాత, ఆస్వాదించలేకపోతున్నారు. కానీ ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు ఇప్పుడు ఈ వస్తువులను చాలా తక్కువ ధరలకు పొందుతారు. ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం, వారికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ చొరవ తీసుకోబడింది. విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు పలు దఫాలుగా సమావేశాల అనంతరం ఈ ప్రణాళికకు సంబంధించిన పనులను ప్రారంభించారు. దీని కింద, విమానాశ్రయాలలో ఆహారం ,పానీయాలు చౌకగా, అందుబాటులో ఉంటాయి, తద్వారా ఎక్కువ మంది ప్రజలు విమానాశ్రయంలో వారి ప్రయాణంలో హాయిగా తినవచ్చు త్రాగవచ్చు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), ఫుడ్ అవుట్‌లెట్‌లు, విమానాశ్రయానికి సేవలందిస్తున్న కొత్త ఏజెన్సీల సహకారంతో ఈ పథకం అమలు చేయబడుతుంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం ప్రయాణికులకు తక్కువ ధరలకు తాజా ఆహారాన్ని అందించడం, తద్వారా వారి ప్రయాణంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయడం.ఈ పథకం అతి త్వరలో అమలులోకి రావచ్చు. ముందుగా కొత్త విమానాశ్రయాల్లో దీనిని పరీక్షించనున్నారు. దీని తరువాత, ఇతర పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్ల కోసం స్థలం ఎంపిక చేయబడుతుంది. ఈ ప్రక్రియ తర్వాత, విమానాశ్రయంలో సరసమైన, సౌకర్యవంతమైన క్యాటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడుతుంది. ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో, ప్రయాణీకులు ఇప్పుడు చౌకైన, నాణ్యమైన ఆహారం పొందుతారు. విమానాశ్రయాలలో ఖరీదైన ఆహార భారం నుండి బయటపడటం ద్వారా, ప్రయాణీకులు తమ ప్రయాణ అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చుకోగలుగుతారు. ఈ పథకం ప్రయాణీకులకు ఉపశమనం కలిగించడమే కాకుండా విమానాశ్రయాల వ్యాపారంలో కొత్త మార్పును తీసుకురాగలదు.

ఆదిలాబాద్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: సమిష్టి కృషితో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచారు ముఖరా(కె) గ్రామస్తులు. వారు ఏ కార్యక్రమం చేపట్టినా వినూత్నంగానే ఉంటుంది. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై వినూత్నంగా తమ నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కాంగ్రెస్ సంవత్సర కాల పాలనలో ప్రజలు విసుగు చెందారని ఆరోపిస్తూ 'వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన వద్దురా నాయనా రేవంత్ రెడ్డి పాలన' అంటూ గ్రామంలో ఫ్లెక్సీ పెట్టి నిరసన వ్యక్తం చేశారు. 26 జనవరి నుంచి ప్రతి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా గ్రామ సభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇప్పుడేమో మండలానికి ఒక గ్రామమే ఎంపిక చేయడం చాలా అన్యాయమని విమర్శించారు. తాము అధికారంలో వచ్చాక 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి 13 నెలలు అవుతున్నా ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. అని రైతు భరోసా బాకీ, తులం బంగారం బాకీ, రైతు రుణమాఫీ బాకీ, మహాలక్ష్మి బాకీ, పింఛన్ బాకీ, 2లక్షల ఉద్యోగాలు బాకీ, ఆరు గ్యారంటీలు బోగస్ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామానికే పథకాలు ఇస్తామంటే మిగిలిన గ్రామాలు మీకు ఓటు వెయ్యలేదా అని ప్రశ్నించారు. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా? లేక మండలానికి ఒక గ్రామానికే ముఖ్యమంత్రివా అంటూ నిలదీశారు. వెంటనే అందరికి ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతి గ్రామంలో ఇలాగే ఆరు గ్యారాంటిలపై నిలదీస్తామని హెచ్చరించారు. కాగా, ఇప్పుడీ ఫ్లెక్సీ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ కార్యక్రమంలో గాడ్గే మీనాక్షి, గాడ్గే సుభాష్, రైతులు తిరుపతి, విఠల్, దత్త, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జమ్మికుంట, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: ప్రమాదవశాత్తు గాయపడి క్షతగాత్రునిగా మిగిలిన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్పల్లి గ్రామానికి చెందిన బందేల రాజశేఖర్ (మనం దినపత్రిక పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ )ఈనెల 4వ తారీఖు నా విధులు నిర్వర్తించుటకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోకి వెళుతుండగా తన ద్విచక్ర వాహనం నుండి క్రిందపడి తీవ్ర గాయాలు అవడంతో శస్త్ర చికిత్స ద్వారావైద్యులు ఆయన కుడి కాలు తొలగించారు .విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష , కార్యదర్శులు సౌడమల్ల యోహాన్ ,ఏబూసి సంపత్, ఆధ్వర్యంలో రాజశేఖర్, కుటుంబానికి ఆదివారం రోజున ఆర్థిక సహాయాన్ని అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు .ఆ తర్వాత ఎస్ ఆర్ కే డైరీ చైర్మన్ బండారి మారుతి కూడా తమ సంస్థ ద్వారా గాయపడిన జర్నలిస్టు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు .ఫోన్ ద్వారా క్షతగాత్రుడిని పరామర్శించిన మారుతి మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ జర్నలిస్టుకు ఏ ఆపద ఎదురైన అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీని ఇచ్చారు . అనంతరం టిడబ్ల్యు జెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండి తోడ్పాటు అందించాలని ,అలాగే జర్నలిస్టు సంఘాలు కూడా శక్తి వంచన లేకుండా ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనివ్వాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతోపాటు , సంఘం సభ్యులు వలిపిరెడ్డి శ్రీనివాస్ , ఎండీ రఫీక్ ఎండి ఖాజఖాన్ ,రచ్చ రవి కృష్ణ , లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## కొత్త ఎస్పీగా బిందు మాధవ్

కాకినాడ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27:కాకినాడ జిల్లా ఎస్పీగా బి.బిందు మాధవ్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు బదిలీలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీగా పనిచేస్తూ కాకినాడ జిల్లాకు ఎస్పీగా వచ్చారు. గతంలో ఎస్పీగా పనిచేసిన విక్రాంత్ పాటిల్ కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు.. ఈసందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తూర్పుగోదావరి జిల్లాలో రంపచోడవరం ఎఎస్పీగా పనిచేశానని అదే జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని జిల్లాలో శాంతి భద్రత విషయంలో దృష్టి సాదిస్తానని ముఖ్యంగా మహిళల రక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.. అనంతరం నూతన ఎస్పీకి జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు..

# ఈసారైనా బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉంటాయా..?

**-ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు**

మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ మరోమారు సిద్ధంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేవైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్కమ్ ట్యాక్స్, జిఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యవహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్ను ఉద్ధరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా.. ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ధి అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీరేషన్తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రబుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యాసవర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు డూడూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యలపై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ధి సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ.. రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేదు. 2047 నాటికి భారతన్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే




లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్ధంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ వెూతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు. భవిష్యత్తై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు, పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్జెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

## మహిళను నడిరోడ్డుపై జుట్టు పట్టి ఈడ్చి కెళ్లిన తోటి మనుషులు

విశాఖ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: విశాఖలో దారుణం జరిగింది. ఏ తప్పు చేసిందో ఏమోగానీ ఓ మహిళను ముగ్గురు వ్యక్తులు జుట్టు పట్టుకుని మరీ నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. మధురవాడ పీఎం పాలెంలోని మిధులపురి వుడా కాలనీలో టిఫిన్ బండి నిర్వహిస్తోన్న ఓ మహిళపై.. పక్కనే ఉన్న దుకాణదారులు కిరాతకం గా ప్రవర్తించారు. ఆమెను కొద్ది దూరం నడిరోడ్డుపై జుట్టు పట్టుకుని ఈడ్చు కెళ్లారు. ఈ దృశ్యా లు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. కాగా, ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తిరిగి తననే బెదిరిస్తు న్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఎలాంటి విచారణ కూడా చేయకుండానే ఇరు వర్గాలపైనా ఎఫ్ఐఆర్లు నమోదు చేసి చేతులు దులుపుకొన్నారని వాపో యింది. హోటల్ సమయం మించి నిర్వహిస్తున్నందున తనపై కేసు నమోదు చేస్తామని పోలీసులు బెదిరిస్తున్నారని ఆరోపించింది. కేసును రాజీ చేసుకోవా లంటూ ఒత్తిడి తెస్తున్నారని తెలిపింది. ఈ క్రమంలో పోలీసులపై సీపీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతోంది. కాగా, ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడాదిలో 55 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్య పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రైవేటు కొలువులపై దృష్టిపెట్టారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వంలో ప్రైవేటు సంస్థల్లోనూ అర్హులకు ఉద్యోగాలు ఇచ్చేలా డీఈఈటీ(డీట్) యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ యాప్ ఏఐ ఆధారంగా పనిచేస్తుంది. పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా పనిచేస్తుంది. నిరుద్యోగులకు ఉన్న నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు ఈ డిజిటల్ ప్లాట్‌పాం కల్పిస్తుంది. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడమే లక్ష్యంగా దీనిని ప్రభుత్వం రూపొందించింది. దీంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రైవేటు సంస్థలో నిరంతరం ఉద్యోగాల కల్పనకు ఈ డీట్ యాప్ పనిచేస్తుందిఈ యాప్‌లో ఉద్యోగ సమచారంతోపాటు స్కిల్ ప్రోగ్రామ్‌లతోపాటు అన్నీ ఒకేచోట లభించేలా డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులోకి తెచ్చారు. ప్రత్యేక యాప్‌ను రూపొందించిన ప్రభుత్వం వివిధ కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను అలాగే అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ తదితర వివరాలను ఈ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులోకి తెస్తుంది. వివిధ అవసరాలకు తగినట్లుగా కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేసుకుంటాయి. నిరుద్యోగులతోపాటు ఫైనల్ ఇయర్‌లో ఉన్న విద్యార్థులు తమ పూర్తి వివరాలను ఇందులో నమోదు చేసుకోవడం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది. వివరాలు నమోదుచేసుకున్న అభ్యర్థులకు కంపెనీలు తమ అవరసాలకు తగిన ఉపాధి అవకాశాలకు సంబంధించిన మెస్సేజ్‌లు, మెయిల్స్ పంపించడంతోపాటు కాల్స్ కూడా చేసి ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. ఈ యాప్ ద్వారా ఉద్యోగాలు కోరుకునేవారికి మాత్రమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చేవారికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. మెరుగైన స్కిల్స్ ఉన్నవారిని ఎంపిక చేసుకోవడానికి కంపెనీలకు వెసులుబాటు కలిగింది.డీట్ యాప్ ప్రస్తుతం ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది డీఈఈటీ పేరిట ఉంటుంది. దీనిని డౌన్‌లోడ్ చేసుకుని ఉద్యోగం కోసం సైన్‌ఇన్ అవ్వాల్సి ఉంటుంది. అందులో వారు అడిగిన ప్రొఫైల్ డేటాను పూర్తిచేసి దరఖాస్తులను సమర్పించాలి. యాప్‌లో లాగిన్ అయిన తర్వాత మీరు ఎలాంటి ఉద్యోగాలు చేయాలనుకుంటున్నారో చూడాలి.వీటితోపాటే నైపుణ్యా భివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కూడా ఈ యాప్‌లో ఉంటాయి.

## నిరుపేద కుటుంబానికి సాయం



కమాన్‌పూర్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: రామగిరి మండలం బేగంపేటలోని కలువల శంకరయ్య కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ ఇరవై ఐదు కేజీల బియ్యం నిత్యవసర వస్తువులను అందజేశారు.ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఎస్సీ కాలనీని సందర్శించగా శంకర య్య అనారోగ్య పరిస్థితిని కాలనీవాసులు వివరించడంతో వారికి నిత్యవసర వస్తువులను అందజేసినట్లు దాసరి శివ తెలిపారు. కార్యక్రమంలో ఇల్లందుల సంజీవ్ ఊదరి కుమార్ గర్రెపల్లి ప్రశాంత్ మాతంగి కుమార్ రాజు సంజీవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



'ఇది నా వ్యక్తిగత వ్యవహారం.. ఇందులో జోక్యం చేసుకోవద్దు!' తరచూ ఈ మాట వింటుంటాం.. నిజానికి నేటి డిజిటల్, గ్లోబల్ ప్రపంచంలో ఆ మాటకు విలువ లేకుండా పోతోంది. ఎందుకంటే వ్యక్తిగత అభిరుచులు, ఆసక్తుల నుంచి సమస్త సమాచారం ప్రతి నిత్యం తస్కరణకు గురవుతూనే ఉంది! గోడలకు చెవులుంటాయనేది పాత సామెత.. కానీ, నేడు.. అంతటా చెవులు.. కళ్లు.. విప్పార్చి, విశ్లేషించి.. జీవితాలను తల్లకిందులు చేసేందుకు తయ్యారుగా ఉంటున్న పరిస్థితి.స్మార్ట్ ఫోన్,ల్యాప్‌టాప్‌లలోఉన్న సమస్త సమాచా రాన్ని సేకరించి బ్యాంకు ఖాతాలను కొల్లగొడుతున్న, వ్యక్తిగత జీవితా లను రోడ్డునపడేస్తున్న ఉదంతాలు కోకొల్లలు. అందుకనే సమాచార పరిరక్షణ ఇప్పుడొక సవాలుగా మారింది. ఈ నెల 28న 'అంతర్జాతీ య సమాచార పరిరక్షణ దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం.ఏదో సందర్భంలో.. దేని కోసమో మనం ఇచ్చిన ఆధార్, పాన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు తదితర వివరాలను దుర్వినియోగం చేస్తున్న తీరు, కొన్ని యాప్‌లలో ప్రత్యక్షమైన ఉదంతాలు తరచూ మనకు కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాంటి మోసాలన్నింటిపై, ప్రజలకున్న హక్కులపై, ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలపై అవగాహన కల్పించేందుకు ఉద్భవించిందే 'ఇంటర్నేషనల్ డేటా ప్రైవసీ డే'. 1981 జనవరి 28న కౌన్సిల్ ఆఫ్ యూరప్ ఓ కన్వెన్షన్‌ను నిర్వహించడం ద్వారా ఈ దినోత్సవానికి అంకురార్పణ చేసింది. సైబర్ క్రైమ్, డేటా సిస్టమ్‌ల సమగ్రత, సైబర్ స్పేస్‌లో గోప్యత తదితర అంశాలపై ఈ కన్వెన్షన్ చర్చించింది. 2007లో తొలిసారి యూరోపియన్ డేటా ప్రొటక్షన్ డేగా జనవరి 28ని ప్రకటించారు. అమెరికాలోని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ 2009లోనూ, ఆ తరువాత సెనెట్ 2010, 2011లోనూ జాతీయ డేటా గోప్యతా దినోత్సవాన్ని గుర్తించాయి. తదనంతరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం అమలు చేయడం ప్రారంభమైంది. దుర్వినియోగం ఇలా..: మనం ఇతరులతో చేసే చాటింగ్‌లు, వాయిస్, వీడియో మెసేజ్‌లతోపాటు పిచ్చాపాటిగా మాట్లాడినవి వినే సదుపాయం ఉంది. మన ఇష్టాయిష్టాలు తెలుసుకుని, వాటి ఆధారంగా డేటా రూపొందించి, క్షణాల్లో ఎవరెవరికో చేరిపోతోందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. ఫోన్‌లు వినియోగించేటప్పుడు వాటి కళ్లు తెరిచి వుండే సాంకేతికత ఉందంటున్నారు. వీటన్నింటి వల్ల తమ డేటా, బ్యాంకు ఇతర వివరాలు ఎలా లీకవుతున్నాయో తెలీక పెద్దలు, సామాజిక మాధ్యమాల్లో దుండగుల బారినపడి పిల్లలు తల్లడిల్లుతున్నారు. ఎదుర్కోవడం ఎలా?: పౌరుల డేటా పరిరక్షణలోనూ, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాల నుంచి పిల్లలను పరిరక్షించుకోవడంలో, ప్రజలందరికీ అవగాహన కల్పించడంలో చాలా దేశాలు మనకంటే ముందున్నాయి. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో 137 దేశాలు చాలా కాలం క్రితమే డేటా పరిరక్షణ చట్టాలు తీసుకొచ్చాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలు ఆన్‌లైన్‌ను వినియోగించడంపై కఠిన నిబంధనలున్నాయి. యూరప్‌లో 16ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రుల అనుమతి అవసరం. సామాజిక మాధ్యమాల్లో 16 ఏళ్ల లోపు పిల్లల ప్రవేశంపై ఆస్ట్రేలియా ఇటీవలే పూర్తి నిషేధం విధించింది. సామాజిక మాధ్యమాలు పసివాళ్ల నుంచి పెద్దల వరకూ వాళ్ల మెదళ్లలో కులం, మతం, ప్రాంతం లాంటి అస్తిత్వ విషబీజాలు నాటి, అంతరాలను తీవ్రతరం చేస్తున్నాయి. అంతేకాకుండా హింస, అశ్లీలతను పెంచి పోషిస్తూ ఎందుకూ కొరగాకుండా చేస్తున్నాయి. వీటన్నింటికీ ప్రజాచైతన్యంతోనే అడ్డుకట్ట పడాలి. అంతర్జాతీయ సంస్థలు తమ ప్రయోజనాల కోసం డేటా చౌర్యానికి పాల్పడుతున్నాయి. ఇలాంటి సమాచార గూఢచర్యంలో బందీ కాకూడదని చైనా గూగుల్, మేటా, వాట్సాప్ వంటి వేదికలకు తన దేశంలో అవకాశం ఇవ్వకుండా, సొంత నెట్‌వర్క్‌లను వినియోగిస్తోంది. బాలబాలికలు ఉపయోగించే మొబైళ్లలో హింస, నేరప్రవృత్తి, లైంగిక ప్రేరేపణ పెంచే సైట్లపైన, సమాచారంపైన గట్టి నియంత్రణను అమలు చేస్తోంది. మనదేశంలో..: మనం డిజిటల్ యుగంలోకి ప్రవేశించి, మూడు దశాబ్దాలు దాటింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – 2000 చట్టం వచ్చినా పౌర సమాచారం గోప్యతకు సంబంధించి పెద్దగా ఉపయోగపడింది లేదు. పౌరుల వేలిముద్రలు, బ్యాంకు ఖాతాలు సహా వివరాలన్నింటినీ సేకరించే ఆధార్ వ్యవస్థ తీసుకొచ్చిన తరువాత కూడా డేటా పరిరక్షణకు అవసరమైన చట్టాన్ని కేంద్రం తీసుకురాలేదు. నిపుణుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో 2012లో జస్టిస్ ఎపి షా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చినా.. ప్రభుత్వాలు అలవికాని తాత్సారం చేశాయి.జీవించే హక్కులో అంతర్భాగం : సుప్రీం తగిన చట్టాలు లేకుండా ఆధార్ కోసం వ్యక్తిగత వివరాలు సేకరించడంపై జస్టిస్ పుట్టస్వామి 2017లో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం 'వ్యక్తిగత గోప్యత హక్కు పౌరుల జీవించే హక్కులో అంతర్భాగం, అందుకనుగుణంగా చట్టం ఉండి తీరాలి' అని తీర్పునిచ్చింది. ఈ తీర్పు ద్వారా వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుగా తొలిసారి ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్‌లో..: 150 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. డేటా రక్షణ చట్టం లేకుండా ఈ ఒప్పందం చేసుకోవడం ప్రాథమిక హక్కులకు భంగకరం. సర్టిఫికెట్ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లు దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ ఏమీ లేదు. రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం డేటా దుర్వినియోగం అయ్యే అవకాశముంది. మీ సేవ, సచివాలయ వ్యవస్థలను వినియోగించకుండా, సచివాలయ సిబ్బందిని కుదించేందుకు ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి.వ్యక్తిగతంగా ఏం చేయాలి?: అనుమానాస్పద యాప్స్, సాఫ్ట్‌వేర్లు డౌన్‌లోడ్ చేయకూడదు. బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలి. క్యాపిటల్, స్మాల్ లెటర్లు, స్పెషల్ క్యారెక్టర్లు,అంకెలు అన్నీ ఉండేలా చూసుకోవాలి. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు ప్రముఖ సైట్లలోనే కొనుగోలు చేయడం ఉత్తమం. కొనుగోలు చేసేటప్పుడు క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు వినియోగిస్తాం. కాబట్టి జాగ్రత్తలు అవసరం.%–% యాంటీ వైరస్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్ అదనపు భద్రత కల్పిస్తుంది కాబట్టి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలి. దీనిపై అవగాహన పెంచుకోవాలి.– ఒకరి వ్యక్తిగత డివైస్‌లోకి అనుమతి లేకుండా వేరేవారు ప్రవేశించకుండా చూసేదే ఫైర్ వాల్. ఇది సెక్యూరిటీ

ఏర్పాటైంది. ఆ కమిటీ అన్ని వర్గాల ప్రజలతో, నిపుణులతో మాట్లాడి ముసాయిదా బిల్లును సమర్పించింది. మార్పులు చేర్పులతో 2019లో ఆ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటైంది. మరో రెండేళ్లకు జెపిసి నివేదిక సమర్పించగా, 2021లో కొత్త బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దానిపైనా అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 2022 ఆగస్టులో ఆ బిల్లును ఉపసంహరించుకున్నారు. తరువాత మరో ముసాయిదా బిల్లును 2022 నవంబర్‌లో ప్రజల పరిశీలనకు విడుదల చేశారు. ఆ బిల్లుపై వ్యక్తమైన అభిప్రాయాలేమిటో, ప్రభుత్వం వేటిని పరిగణనలోకి తీసుకుంటుంది లాంటి వివరాలేవీ కేంద్ర ప్రభుత్వం వెల్లడించలేదు. 2023 ఆగస్టులో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టాన్ని కేంద్రం ఆమోదింపజేసుకుంది. దాని అమలుకు సంబంధించిన నిబంధనల రూపకల్పనకు ఇంతకాలం పట్టింది. ఈ నెల 3న డిపిడిపి చట్టం ముసాయిదాను సరికొత్తగా విడుదల చేసింది. ఇందులోని నిబంధనలపై అభ్యంతరాలను, సూచనలను వచ్చే నెల 18లోగా తెలియజేయాలని కోరింది. ఇందులో ఏమున్నాయి?: ముసాయిదాలో ఉన్న కొన్ని అంశాలను స్వాగతిస్తుండగా.. మరికొన్ని అంశాలపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. 2023 చట్టంలోని సెక్షన్ 36 ప్రకారం ప్రభుత్వం వ్యక్తిగత సమాచారాన్ని కోరవచ్చు. ఇప్పుడు తాజాగా రూల్ 22కు మరింత పదునుపెట్టింది. దీని ప్రకారం వ్యక్తుల అనుమతి పొందకుండానే కంపెనీల నుంచి ఆ వ్యక్తికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని కోరే హక్కు కేంద్ర ప్రభుత్వానికి దాఖలు పడుతుంది. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రతా ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వ్యక్తిగత సమాచారం సేకరించవచ్చు. ప్రభుత్వం ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించ వచ్చు. అందుకోసం ప్రభుత్వం నియమించిన అధికారులు ఎలాంటి అభ్యర్థనలు, లిఖితపూర్వక విజ్ఞాపనలు ఇవ్వాల్సిన అవసరం లేదు.రూల్ 22 ప్రకారం ఏదైనా సమాచారం దేశ భద్రత, సార్వభౌమత్వా నికి భంగకరమని ప్రభుత్వం భావిస్తే దానిని ప్రభుత్వం బయటపెట్టా ల్సిన అవసరం లేదు. దీనిని ప్రభుత్వాలు కక్షసాధింపునకు, ప్రత్యర్థులపై అక్రమ కేసుల బనాయింపునకు ఉపయోగించవచ్చుననే ఆందోళన వ్యక్తమవుతోంది. బీమా కొరెగావ్ కేసుల విషయంలో ఇలాంటి పరిస్థితే ఏర్పడిందనే విమర్శలు వెల్లువెత్తాయి.ఏదైనా సమాచారాన్ని కోరాల్సిన అవసరం ప్రభుత్వానికి వుందా? లేదా? అలా కోరడం చట్టబద్ధమేనా? అని పరిశీలించే యంత్రాంగం ఏదీ ఉండదు. ప్రభుత్వం ఏదైనా సమాచారం కోరినప్పుడు దానిని సవాలు చేసేందుకు వ్యవస్థ అంటూ ఏదీ ఉండదు. ఈ నిబంధనల వల్ల ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. అవసరానికి మించిన సమాచారం సేకరించవచ్చు. ఏవైనా సంస్థల అజాగ్రత్త వల్ల వినియోగదారుల డేటా లీకైతే.. డేటా సేకరిస్తున్న విధానాలను సవాలు చేయడానికి, వివరణ కోరడానికి అవకాశం ఉంది. నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం డేటా పరిరక్షణ బోర్డు (డిపిబి) ఏర్పాటు చేస్తుంది. ప్రతి సంస్థ తమ ఖాతాదార్ల గోప్యత దెబ్బతినకుండా చూసేందుకు, వినియోగదారుల నుంచి అవసరమైన అనుమతులు పొందేందుకు డేటా పరిరక్షణ ప్రత్యేక అధికారిని నియమించాలి. నిఘా పెట్టాలి. డేటా లీక్‌ను అరికట్టడంలో విఫలమైతే ఆ సంస్థకు రూ.250 కోట్ల వరకూ జరిమానా విధిస్తారు. 18 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరవడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. డేటా రక్షణ చర్యలకు కట్టుబడి ఉన్నంత వరకూ విద్యాసంస్థలు, క్లినికల్, మానసిక ఆరోగ్య సంస్థలు, అనుబంధ ఆరోగ్య సంరక్షణ సంస్థలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తల్లిదండ్రుల సమ్మతిని ధ్రువీకరించాల్సిన అవసరం లేదు.

## మరణంలో వీడని భార్యాభర్తల బంధం

### భర్త మరణించిన గంటల వ్యవధిలోనే భార్య మృతి
### సామాజిక కార్యకర్త కర్నె రవి ఇంట విషాదం



భద్రాద్రి, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: మూడుముళ్ళు, ఏడడుగులతో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకూ అలాగే సాగింది. అనారోగ్యంతో భర్త మృతి చెందిన గంటల వ్యవధిలో భార్య కూడా కన్నుమూసింది. ఈ విషాద ఘటన మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జరిగింది. భార్యాభర్తల బంధం శాశ్వతం. వారిరువురు ఒకరికోసం ఒకరు బతకడమే జీవితం.. ఇది నిజం.. అందుకు సజీవ సాక్ష్యం ఆ దంపతుల జీవితం.. వివరాల్లోకి వెళ్తే పగిడేరు గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నె రవి తండ్రి సోమయ్య అనారోగ్యంతో ఈనెల 24న మృతి చెందారు .కాగా, తన భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య కర్నె నాగమ్మ గుండె ఆగిపోయింది. జీవితాంతం తోడు నీడగా ఉంటామని చేసిన పెళ్లి నాటి ప్రా మాణాన్ని పాటిస్తూ భర్త వెంటే పయనించింది ఆ ఇల్లాలు. మృత్యువు లోను వారి బంధం విడిపోలేదు. సోమవారం భార్య నాగమ్మ గుండెపోటుతో మృతి చెందింది. గ్రామానికి చెందిన భార్య భర్తలు, సామాజిక కార్యకర్త రవి మాతృ మూర్తులు ఇద్దరు కొన్ని గంటల సమయంలోనే చనిపోవడంతో రవి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు ఆయనను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అన్న విధి విచిత్రం.. ఇలాంటి కష్ట సమయంలో మీకు ఆ దేవదేవుడు మనో ధైర్యం ప్రసాదించాలని,మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఈ తీరని దుఃఖాన్ని భరించే శక్తిని మీకు, మీ కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

## కలెక్టర్ స్టేప్పులదిరాయి?

మచిలీపట్నం, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: కానీ ఈ కలెక్టర్ గారు మాత్రం ఉదయం దేశ భక్తి సేవలో తరించి.. సాయంత్రం డ్యూయెట్ సాంగ్స్ కు డ్యాన్స్ వేసి జిల్లా అధికారులను అలరించడం చర్చనీయాంశంగా మారింది..రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం సాయంత్రం కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులకు 'అట్ హోం ' పేరిట తేనేట్ విందు ఇచ్చారు..ఈ వేడుకల్లో కలెక్టర్ బాలాజీ దంపతులు పలు డ్యూయెట్ సాంగ్స్ కు స్టెప్పులు వేశారు. కలెక్టర్ దంపతుల డ్యాన్స్ కు జిల్లా అధికారులు మైమరచిపోయారు. వాళ్లు కూడా కలెక్టర్ తో కలిసి ఆడిపాడారు. సమాచార శాఖాధికారులు ఫోటోలు, వీడియోలు తీసినా మీడియాకు రిలీజ్ చేయలేదు. కానీ జిల్లా అధికారుల్లోనే కొంత మంది కలెక్టర్ దంపతుల డ్యాన్స్ వీడియోలను లీక్ చేశారు.ఇప్పుడు ఆ వీడియోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## మహారాష్ట్రలో గిలైన్ బారె సిండ్రోమ్ కలకలం

### కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా వ్యాప్తి
### సోలాపుర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మరణం



ముంబయి, యదర్థవాది ప్రతినిధి, జనవరి 27: మహారాష్ట్రలో గిలైన్ బారె సిండ్రోమ్ కలకలం సృష్టిస్తోంది. తాజాగా సోలాపుర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మరణించగా.. అందుకు జీబీఎస్ కారణమని అనుమానిస్తున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుంది. దాని బారిన పడిన వ్యక్తుల్లో డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆ ఇన్ఫెక్షన్‌కు రోగనిరోధక వ్యవస్థ ప్రతిస్పందించే క్రమంలోనే జరిగే పొరపాటే కొందరిలో జీబీఎస్‌కు దారితీస్తుంది. ప్రతీ వెయ్యి మందిలో ఒకరికే ఈ పరిస్థితి ఎదురవుతుంది.పుణెలో ఇప్పటివరకు నమోదైన జీబీఎస్ కేసుల సంఖ్య 101కి చేరుకుంది. వారిలో 16 మంది వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నారు. మృతిచెందిన వ్యక్తి కూడా పుణెలోనే చికిత్స పొందాడు. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది. ఆ రుగ్మత బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డయేరియాకు కారణమయ్యే కాంపిలోబ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా జీబీఎస్‌కు కారణం కావొచ్చని వైద్యులు అనుమానిస్తున్నారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు. బాధితుల్లో 80 శాతం మంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఆరు నెలల్లో స్వతహాగా నడవగలరు. మరికొంతమందికి మాత్రం ఆ సమయం ఏడాది లేక అంతకంటే ఎక్కువ కూడా కావొచ్చు. ఈ చికిత్స ఖర్చుతో కూడుకున్నది. ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఒక్కొక్కటి వేలల్లో ఉంటాయి. దీనిని దృష్టిలోపెట్టుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రోగులకు ఊరట కలిగించే ప్రకటన చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా జీబీఎస్ చికిత్స అందిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక

మంగళవారం 28-01- 2025

# ఓటీటీలోకి 'పుష్ప 2'



గతేడాది డిసెంబర్ 05న థియేటర్లలో విడుదలైన 'పుష్ప 2' సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసేసింది. మొదటి రోజు నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటివరకు రూ. 1890 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. తద్వారా దంగల్ తర్వాత అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. ఇటీవలే రిలీజ్ చేసిన పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ కు కూడా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. కొత్త సీన్లను చూడడానికే ఆడియెన్స్ థియేటర్లకు పరుగులు తీస్తున్నారు. దీంతో చాలా చోట్ల ఇప్పటికీ పుష్ప 2 థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడుతున్నాయి. ఇదిలా ఉంటే పుష్ప 2 సినిమా థియేటర్లలో రిలీజై దాదాపు రెండు నెలలు కావస్తోంది. దీంతో ఈ బ్లాక్ బస్టర్ మూవీని ఎప్పుడెప్పుడు ఓటీటీలో చూద్దామా? అని చాలామంది వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పుడీ నిరీక్షణకు తెర పడనుంది. మరో మూడు రోజుల్లో అల్లు అర్జున్ సినిమా ఓటీటీలోకి రానుంది. పుష్ప 2 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. థియేటర్లలో విడుదల అయిన 56 రోజుల తర్వాతే డిజిటల్ స్ట్రీమింగ్ అవుతుందని ఇదివరకే ప్రకటించారు. ఇందుకు తగ్గట్టుగానే 'పుష్ప2: ది రూల్' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తూ రీలోడెడ్ వెర్షన్‌ను డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తుంది. జనవరి 30 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో పుష్ప 2 స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు పుష్ప 2 రీలోడెడ్ వర్షన్ గురువారం రిలీజ్ కానున్నట్లు నెట్ ఫ్లిక్స్ యాప్‌లో చూపిస్తోంది. కాగా డిసెంబరు 5న 3 గంటలా 20 నిమిషాల నిడివితో విడుదలైన 'పుష్ప2'కు అదనంగా మరో 20 నిమిషాల సన్నివేశాలను జత చేశారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలకు పెరిగింది. ఇప్పుడు ఓటీటీ వెర్షన్‌ను కూడా ఇదే రన్ టైమ్ తో స్ట్రీమింగ్ చేయనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నూ పుష్ప 2 స్ట్రీమింగ్ కానుంది.

# కన్నప్పలో ప్రభాస్ కీలక పాత్ర





ప్రభాస్‌ని స్క్రీన్‌పై ఎన్ని అవతారాల్లో చూసిన చాలు అనిపించడం లేదు. అందుకేనేమో రెబల్ ఫ్యాన్స్ 'కన్నప్ప'లో ప్రభాస్ లుక్ కోసం చాలా ఎగ్జైట్ అవుతున్నారు. ఈ బజ్ ని దృష్టిలో పెట్టుకొనే మంచు విష్ణు మెగా ప్లాన్ వేశాడు. ఇప్పటి వరకు సినిమాలోని కీలక పాత్రల లుక్స్ అని రిలీజ్ చేసిన విష్ణు.. ప్రభాస్ లుక్ మాత్రం కాస్త ఆలస్యం చేశాడు. గత సోమవారం శివుడి పాత్రలో అక్షయ్ లుక్ రిలీజ్ చేయగా, కేవలం ప్రభాస్ లుక్ మాత్రమే బాకీ ఉంది. మరోవైపు ఈ సినిమా రిలీజ్ ఏప్రిల్ మాసంలో ఉ ంది. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ లుక్ ని మహాశివరాత్రికి రిలీజ్ చేస్తారేమో అంతా భావించారు. కానీ విష్ణు సూపర్ ట్విస్ట్ ఇచ్చాడు. ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పుడు ప్రభాస్ ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. ఎందుకంటే అందరి పాత్రలు ఎంతో కొంత కనిపించిన ప్రభాస్ నామాల దర్శనంతోనే ఫ్యాన్స్ కి సరిపెట్టేశాడు విష్ణు. విష్ణుకు కావాల్సింది కూడా అదే. ఎందుకంటే దీంతో ప్రభాస్ ని చూడటానికి అందరిలో స్పెషల్ బజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే విష్ణు తన సోమవారాల సెంటి మెంట్ తో వచ్చే సోమవారం(ఫిబ్రవరి 3)న ప్రభాస్ పోస్టర్ రిలీజ్ చేస్తామని ప్రకటించాడు. ప్రస్తుతానికి ఒక హాఫ్ పోస్టర్ ని రిలీజ్ చేశాడు. చాలామంది ఎక్స్‌పెక్ట్ చేసిన దానికంటే ప్రభాస్ విభిన్నంగా కనిపించడంతో ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఇంటర్నెట్ లో ప్రభాస్ లుక్ లీక్ అయ్యింది. దీన్ని విష్ణు ఎలా కవర్ చేస్తాడో తెలియాలి అంటే ఫిబ్రవరి 3 వరకు వెయిట్ చేయాల్సిందే.

# ట్రైలర్ రిలీజ్‌కు తండేల్ రెడీ

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉ ండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.







# పెళ్లి తరువాత కూడా గ్లామర్‌తో రెచ్చగొడుతున్న శోభిత



అక్కినేని నాగచైతన్య సమంత డివోర్స్ తర్వాత, శోభితా దూళిపాళ్ల తెరపైకి వచ్చింది. వీరి విడాకుల అనంతరం ఈ బ్యూటీ పేరు సోషల్ మీడియాలో ఎప్పుడూ వైరల్ అవుతూనే వచ్చింది. చైతూ, శోభితా ప్రేమలో ఉన్నారంటూ అనేక వార్తలు వచ్చాయి. ఇక వీటన్నింటి మధ్య ఆ వార్తలనే నిజం చేస్తూ నాగచైతన్య, శోభితను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని కోడలిగా మారిన తర్వాత శోభిత అందం విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా తన గ్లామర్ ఫొటోలతో నెట్టింట్లో తెగ రచ్చ చేస్తోంది. దీంతో ఏంటీ శోభితా సమంతను బీట్ చేయాలని చూస్తుందా ఏంటీ... నాగచైతన్యకు భార్య అయిన తర్వాత గ్లామర్ తో అందాల ట్రీట్ ఇస్తుంది అంటున్నారు కొందరు. మరికొందరేమో, సమంత గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తే తప్పు పట్టారు, మరి ఇప్పుడు శోభితా చేసేది కరెక్టనే అక్కినేని కోడలు అయిన తర్వాత హద్దులు దాటి మరి గ్లామర్ అరాచకం సృష్టిస్తుంది. ఇదేంటి అంటూ ప్రశ్నిస్తున్నారు.

# వారి ప్రవర్తన బాగాలేదు : మంచులక్ష్మి

టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతేకాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్‌ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలంటేవేధించారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా? ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలుగుతున్నారు? అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# అందంతో కట్టిపడేస్తున్న ఈషారెబ్బ

నెట్టింట్లో ఎప్పుడూ తన గ్లామర్ ఫొటోలతో రచ్చ చేసే ముద్దుగుమ్మల్లో ముందు వరసలో ఉంటుంది బ్యూటీ ఈషా రెబ్బ. ఈ బ్యూటీ అంతక ముందు తర్వాత అనే సినిమాతో తెలుగ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం తక్కువే అని చెప్పాలి. అందం, అభినయం ఎంత ఉన్నా, అవకాశాల్లో మాత్రం చివరి ప్లేస్‌లో ఉంటుంది. ఈ అందాల తార. ఎప్పుడూ మంచి అవకాశాల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంటుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో చీరకట్టులో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఈషా స్లీవ్ లెస్ జాకెట్ ధరించి, చీరలో చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.